

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 16 అక్టోబర్ 2024


## వార్షిక తనిఖీలలో భాగంగా పటాన్ చెరు డియస్పి కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

పటాన్ చెరు మేజ న్యూస్...వార్షిక తనిఖీలలో భాగంగా మంగళ వారం నాడు పటాన్ చెరు డియస్పి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డియస్పి కార్యాలయ ఆవరణ పరిశుభ్రత, కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను తనకి చేస్తూ.., తగు సలహాలు సూచనలు చేశారు. డౌరీ డెత్, ఎస్సి,ఎస్టీ వంటి సున్నిత కేసులను ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు నూతన చట్టాల ప్రకారం తగు జాగ్రత్తలను పాటించి నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. అదే విధంగా గ్రేవ్ కేసులలో ఇన్స్పెక్టర్లకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని, వివిధ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసే విధంగా యస్.హెచ్.ఒ.లకు గైడ్ చేయాలని డియస్పి ను సూచించారు. పటాన్ చెరు సబ్-డివిజన్ హైదరాబాద్ పరివాహక ప్రాంతం కావున ఎక్కువగా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, అధిక పరిశ్రమలు ఉండటంతో ఉపాది కోసం వచ్చే మైగ్రేట్ లేబర్ తో పాటు తరుచూ ఉద్యోగుల



మిగతా 5లో

## మహారాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు

పుల్కల్ మేజర్ న్యూస్.....మహారాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఆధ్యాత్మిక లో ధర్మ గురు పోరా దేవి పీఠాధిపతి బాబు సింగ్ మహారాజ్ కు ఎమ్మెల్సీ పదవి కేటాయించినందుకు మంగళవారం నాడు చౌటాకూర్ మండలం బొమ్మరెడ్డి గూడెం గ్రామంలో భవానీ మాత సేవలాల్ మహారాజ్ ఆలయం వద్ద గ్రామస్తులు ప్రత్యేక బోగ్ పూజలు నిర్వహించి పటాకులు పేల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ మాట్లాడుతూ యావత్తు భారతదేశ బంజారాలను గుర్తిస్తూ ఆధ్యాత్మిక విభాగంలో పౌరాదేవి పీఠాధిపతి ధర్మ గురు బాబు సింగ్ మహారాజ్ కు మహారాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ పదవి కేటాయించినందుకు మహారాష్ట్ర ప్రభుత్వానికి,మహారాష్ట్ర గవర్నర్ గారికి,భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు బాబు సింగ్ మహారాజ్ కు ఎమ్మెల్సీ పదవి కేటాయించడంతో యావత్తు బంజారా



సమాజం హర్షం వ్యక్తం చేస్తూ బంజారా జాతికి గుర్తించి దేశంలో ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు కూడా బంజారాలను గుర్తించకుండా ఆధ్యాత్మిక విభాగంలో బాబు సింగ్ మహారాజ్ కి మొట్టమొదటిసారిగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి కేటాయించినందుకు యావత్తు భారతదేశ బంజారాలు గర్వపడుతూన్నరని అన్నారు. ఈ కార్యక్రమం లో శంకర్ నాయక్, సుభాష్, ఉమ్లా, మోహన్, పుణ్య, హరి లాల్, దేవీ, శివ, నరేందర్, దుర్వాస్, విజయ్, నరేష్, ప్రేమ్ లాల్, విగేష్, హరి, తిలక్, సంతోష్, రాములు, కిషన్, పాండ్య, మోహన్, ప్రకాష్, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## డీఎస్సీ 2024 అభ్యర్థులకు నియామక పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ : క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా హాజరై, కౌన్సిలింగ్ ప్రక్రియను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా 2024 డీఎస్సీ డీఎస్సీ ఎంపికలో 1:1 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థులకు వివిధ పాఠశాలల్లో ఉద్యోగాలు కేటాయించడం జరిగింది. ఈ నియామకంలో ప్రత్యేకంగా అభ్యర్థులు పాల్గొన్నారు.విద్యాశాఖ అధికారులు కౌన్సిలింగ్ సమయంలో అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, నియామక ప్రక్రియ పూర్తి స్థాయిలో పారదర్శకతతో, నిబంధనల ప్రకారం జరుగుతుందని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నియామకాలు జరిగేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టిందని తెలిపారు.ప్రభుత్వం విద్యా రంగం పురోభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యమైన ఉపాధ్యాయ నియామకాలను చేపడుతోందని, నియామకాలు పూర్తిగా కౌన్సిలింగ్ ద్వారా పారదర్శకంగా జరుగుతున్నాయని తెలిపారు.కౌన్సిలింగ్ ప్రక్రియలో పాఠశాలలకు కేటాయింపు కొలువులు పూర్తిగా మెరిట్ ఆధారంగా, ఎంపిక విధానం ప్రకారం జరగనున్నట్లు తెలిపారు. కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులు ముందుగా తమ అసలైన విద్యార్హత పత్రాలను సమర్పించి ధృవీకరణకు హాజరయ్యారు. వారి సర్టిఫికెట్లు, కేటగిరీలు, విభాగాల వారీగా కేటాయింపు చేయడం జరిగింది.కౌన్సిలింగ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, అభ్యర్థులు ఎటువంటి సందేహాలు లేకుండా కౌన్సిలింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నియామకాలు పూర్తిగా ప్రభుత్వ నియామక నిబంధనల ప్రకారం నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అత్యుత్తమమైన విద్య అందించేందుకు కృషి చేయాలని, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడంపై దృష్టి పెట్టాలని సూచించారు.కౌన్సిలింగ్ సమయంలో అభ్యర్థులు పాఠశాలల కేటాయింపుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఉత్తమ ఉపాధ్యాయ సేవలు అందించేందుకు కృషి చేస్తామని కొందరు అభ్యర్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, నియామక ప్రక్రియలో ఎటువంటి వివాదాలు లేకుండా నియామకాలు జరిగినందుకు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి ఈ నియామకాలు కీలకమని, విద్యార్థులకు మంచి ఉపాధ్యాయులు దొరకడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. నియామక పత్రాలను అందుకున్న ఉపాధ్యాయులు తక్షణమే తమ బాధ్యతలను నిర్వర్తించాలని, విద్యార్థులకు ఉన్నత ప్రమాణాల విద్య అందించేందుకు తగిన విధంగా శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి జెడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డిఇఓ వేంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

## భూకబ్జా నుండి కాపాడాలని ఆర్డీవోకు వినతి



మిగతా 4లో

## చెత్త సేకరణ పై నిర్లక్ష్యం చేయరాదు : మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్



మిగతా 5లో

## ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల పంపిణీ




జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం వావిలాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు జిన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తులను ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు టీఎస్ జిన్నారం మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు పవన్ రాజు ఆధ్వర్యంలో దరఖాస్తులను ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్, సంఘం వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మ ఋషి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం లోని పార్కులు , గ్రేవ్ యార్డులు, కమ్యూనిటీ హాల్స్ పెండింగ్ లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేయాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. మంగళవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను అభివృద్ధి పనులపై కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని కోరారు. దీనికి అపూర్వ చౌహన్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే మాధవరం తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఇ చెన్నారెడ్డి, డిఈ గోవర్ధన్ , పాల్గున్నారు.

## సమస్యలు తెలపండి.. పరిష్కరిస్తాం : డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సమస్యలు తెలపండి.. పరిష్కరిస్తామని, ప్రజా సమస్యలపై పరిష్కారం కొరకే పాదయాత్ర చేస్తున్నట్టు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ సాయి నగర్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్, స్థానిక కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర చేశారు. ఈ మేరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ, ఓపెన్ నాలా పనులను, అలాగే దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాలని చేయాలనీ డిప్యూటీ మేయర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ ప్రవీణ్, నాయకులు సంభాశివా రెడ్డి, జలగం చంద్రయ్య, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవతా విగ్రహాల ధ్వంసాన్ని ఖండిస్తూ... మౌలాలిలో బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

### -ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి : కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గత కొద్ది కాలంగా జంట నగరాలలో హిందూ దేవాలయాలలోని విగ్రహాలపై ముష్కరులు చేస్తున్న దాడులను ఖండిస్తూ మంగళవారం మౌలాలి లో డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ నేతృత్వంలో బిజెపి మౌలాలి డివిజన్ అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు చేతబూని, ఓల్డ్ సఫిల్ గుడా చౌరస్తా నుండి సంతోషిమాత చౌరస్తా వరకు బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గున్నాల సునీతయాదవ్, మల్కాజిగిరి బిజెపి సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ... హిందూ దేవాలయాలలో విగ్రహాలకు రక్షణ కల్పించడంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైందని విమర్శించారు. ఇటీవల సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అని పెద్ది సాయిబాబు మాట్లాడు తూ..అమ్మవారి విగ్రహాల మీద దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో డివిజన్ లోని హిందువులు అందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మల్కాజిగిరి అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ పి. కిరణ్ మాట్లాడుతూ..పదే పదే ఇలాంటి ఘటనలు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు స్పందించక పోవడం వారి బాధ్యతా రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మౌలాలి డివిజన్ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శులు శివగౌడ్, వెంకటేష్ నేత, ఓబీసీ నాయకులు మహేష్, మహిళా అధ్యక్షురాలు రాధాబాయి, అరుణ, సీనియర్ నాయకులు మురళి, కిరణ్ యాదవ్, భరత్ భూషణ్ యాదవ్, జగదీష్ యాదవ్, జహంగీర్,రమణ, రాము, ప్రసాద్ చౌదరి,సాయిబాబా, శాంతారావు,మహేష్, పవన్ గౌడ్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలు : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ :రాష్ట్రంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రతిష్ఠాత్మక పథకాన్ని పక్కాగా అమలు చేయడం కోసం ఇందిరమ్మ కమిటీలను నియమించనుందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన
కార్పొరేటర్లు, అధికారులతో కలిసి ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గృహనిర్మాణ పథకం కింద, ప్లాట్లు కలిగి ఉన్న అర్హులైన పేద లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలు మంజూరు చేయబడుతుందని, అదే విధంగా భూమి లేని పేదలకు ఇళ్ల స్థలం మరియు రూ. 5 లక్షల సహాయం మంజూరు చేయబడుతుందని తెలిపారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కమిటీల నియామకానికి వారంతంలోపు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ



కమిటీలకు మున్సిపల్ కార్పొరేషన్ లో ఆయా డివిజన్ కార్పొరేటర్ చైర్మన్‌గా, వార్డు అధికారి కన్వీనర్‌గా ఉంటారన్నారు. ఈ రెండు కమిటీల్లో స్వయం సహాయక సంఘాల నుంచి ఇద్దరు మహిళలు, కార్పొరేషన్ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే ముగ్గురిని సభ్యులుగా నియమించనున్నారని తెలిపారు. ఈ ముగ్గురిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున నియమించాలని సూచించారు. ఈ కమిటీ ఇందిరమ్మ ఇళ్ల లబ్దీదారులని ఎంపిక చేస్తుందని, ఎవరైనా అనర్హులు ఎంపికై బిల్లులు తీసుకుంటే వారిపై ఫిర్యాదు చేసి, నిధులు రాబట్టే అధికారం వీరికి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, వెంకట రామయ్య, శ్రీరాములు, రవికిరణ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్, ఎం.సుజాత, కో ఆప్షన్ సభ్యురాలు వాణీ స్టీఫెన్ పాల్, ఎస్ ఈ సత్యనారాయణ, మేనేజర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతిపై ఆటో డ్రైవర్.. అత్యాచారం....

### గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు..

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : యువతిపై ఆటో డ్రైవర్ అత్యాచారం చేసిన ఘటన గచ్చిబౌలి పోలిస్ స్టేషన్లో పరిధిలో చోటు చేసుకుంది. తనపై జరిగిన అఘాయిత్యంపై పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. సోమవారం అర్ధరాత్రి రామచంద్రపురం వద్ద ఆటో ఎక్కినట్లు ఆమె తెలిపింది. అర్ధరాత్రి 2 : 30 గంటల సమయంలో మసీదుబండ ప్రాంతానికి చేరుకున్నాక తనపై అత్యాచారం చేశాడని ఫిర్యాదులో పేర్కొంది. యువతి అమీర్‌పేటలోని ఓ నిర్మాణ సంస్థ కార్యాలయంలో పనిచేస్తుంది.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు. నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. సోమవారం రాత్రి అత్యచారం చేశారని ఫిర్యాదు చేసిన యువతిని వైద్య పరీక్షలు నిమిత్తం కొండాపుర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలకు యువతి సహకరించడం లేదు. దీంతో పోలీసులు యువతికి వైద్యుల చేత కౌన్సిలింగ్ ఇప్పిస్తున్నారు. అదేవిధంగా యువతి పొంతన లేని సమాధానాలు ఇస్తుండటంతో పోలీసులు అయోమయంలో పడ్డారు. దీంతో సాంకేతిక ఆధారాలను సేకరించే పనిలో పడ్డారు. యువతిని ఆటో డ్రైవర్ ఎక్కడ ఎక్కించుకున్నాడు, ఎటువైపు తీసుకెళ్లాడో తెలుసుకునేందుకు సీసీటీవీ పుటేజ్లను పరిశీలిస్తున్నారు.

## శక్తిగా అవతరించి సజ్జనులకు తోడ్పతుంది జగన్మాత : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట మేజర్ న్యూస్ :సమాజంలో ఎప్పుడూ మంచిచెడూ కలిసే ఉంటాయని, వాటి మధ్య జరిగే సంఘర్షణలో మంచి గెలవటానికి ప్రతీక విజయదశమి అని, అలా మంచి గెలవటానికి ఎప్పుడు ఏ శక్తి కావాలో ఆ శక్తిగా అవతరించి సజ్జనులకు తోడ్పతుంది జగన్మాత అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద ను శాలువాతో సత్కరించి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని, ప్రజలందరికీ జీవితాల్లో కూడా చీకటి రోజులు తొలగి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఆల్వాల్, అంబెడ్కర్ నగర్‌లో అబ్దుల్ కాలామ్ 93వ జయంతి వేడుకలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : అను శాస్త్ర, క్షిపణి పితా మహుడు, మాజీ భారత రాష్ట్రపతి స్వర్గీయ ఎ. పి. జే. అబ్దుల్ కలామ్ 93 వ జయంతి ని ఆల్వాల్ లోని అంబెడ్కర్ నగర్ పాత ఆల్వాల్ లో అణగారిన ప్రజాహక్కుల పోరాటం సమితి, గద్దర్ అభిమాన సంఘాల అధ్యక్షులు, దా. అంబెడ్కర్ ఫౌండేషయిన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. ఎల్. యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లార్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రఘ్నుడు మార్గ నిర్దేశకుడు, ప్రపంచానికి ఆదర్శ ప్రాయుడు, యువత భవిత కోసం పరి తపించిన మహా తపస్వి , క్షిపణి పితామహుడు, అయినా దా. ఎ. పి.జే. అబ్దుల్ కలామ్ తుది శ్వాస విడిచేంత వరకు భారత మాత సేవలో తరించిన మహనీయుడు అని కొనియాడారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

**- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ను మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన అత్తు ఇమామ్**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చూడాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి దామోదర రాజనర్సింహ సూచించినట్లు కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. మంగళవారం రోజున హైదరాబాదులోని గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మంత్రి దామోదర రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో టీపీసీసీ అధ్యక్షునీ సూచనతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి



కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ నజ్జు మధు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టరాదు : ఏసిపి మధు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్... జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఏసిపి మధు అన్నారు.మంగళ వారం రోజున జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో అకస్మాత్తుగా అనుకోకుండా ఏవైనా చిన్న చిన్న సంఘటన జరిగినప్పుడు అందరూ కలసి ఐక్యమత్యంగా ఉంటూ సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. చెప్పుడు మాటలువిని ఐక్యమత్యాన్ని చెడగొట్ట వద్దని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం తప్పకుండా ఉంటుందన్నారు. అనుకోకుండా అకస్మాత్తుగా ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు.యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. యువత ఉ న్నతనమైన ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రుంచివేయాలని



తెలిపారు. సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తో పాటు వివిధ మతాల పెద్దలు, ప్రజా ప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జా నుండి కాపాడాలని ఆర్డీవోకు వినతి

మెదక్, మేజర్ న్యూస్: తమ తాతలు తండ్రుల నుండి నుంచి తరతరాలుగా కాస్తు చేసుకుంటున్న భూమిని మా పక్క పొలం వ్యక్తులు కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని వారు చేస్తుకున్న పౌతి దరఖాస్తును ఆపాలని కోరుతూ బాధితులు తూప్రాన్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. తూప్రాన్ మున్సిపాలిటీలోని రావెళ్ళికి చెందిన మన్నె ఇందిరమ్మ భర్త లక్ష్మినారాయణ మరియు మన్నె వెంకమ్మ భర్త నర్సయ్య కుటుంబ సభ్యులు తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మున్సిపాలిటీ రావెల్లికి శివారులోని సర్వేనెంబర్ 288లో మన్నె ఇందిరమ్మ, మన్నె సత్తెమ్మ వారి కుమారులు తన కుటుంబ సభ్యులతో కలిసి గత 30 సంవత్సరాలుగా తమ భూమిని కాస్తు చేసుకుంటూ జీవిస్తున్నారు. తమకు భూమిని లేకున్నా పక్క పొలంలోని వ్యక్తులు అనగా మంగలి మణెమ్మ భర్త సత్తయ్య, మరి కొంతమంది వ్యక్తులు తూప్రాన్ కు చెందిన ఓ విలేఖరి సహకారంతో భూమిని దున్నించి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని, తాను విలేఖరి నాని బెదిరిస్తూ, తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు.ఈ మేరకు ఆర్డీవోకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా



బాధితులు తమ పూర్వీకుల సమాధులు కూడా అదే పొలంలో ఉన్నాయని వాటి పక్కనుండే పొలాన్ని దున్నుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తను పెద్ద విలేకరిని తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని గతంలో మాపైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశాడని ఈ సందర్భంగా వాయిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తూప్రాన్ ఆర్డీవో స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డికి బాధిత వ్యక్తులు ఫిర్యాదు చేశారు.

# ఎరువుల డీలర్లకు క్షేత్రస్థాయి సందర్శన మరియు శిక్షణ కార్యక్రమం



రామాయంపేట మేజర్ న్యూస్ : జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ హైదరాబాద్ మరియు వ్యవసాయ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పాదక పంపిణీ దారుల డిప్లమో కోర్సులో భాగంగా 48 వారాలపాటు శిక్షణ తరగతులు భాగంగా నేడు మెదక్ జిల్లా డీలర్లకు క్షేత్ర సందర్శన రామాయంపేట నందు నిర్వహించడం జరిగింది రాష్ట్రంలోనే వినూత్నంగా అతి తక్కువ మంది పండిస్తున్నటువంటి నూతన పంట అయినటువంటి ఖర్జూర సాగు చేస్తూ విజయవంతంగా తన సొంతంగా మార్కెటింగ్ చేస్తున్నటువంటి అభ్యుదయ రైతు సత్యనారాయణ ఖర్జూర క్షేత్రాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా అదనపు సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ మెదక్ జిల్లా సంబంధించిన సుమారు 40 మంది డీలర్లకు విత్తనం దశ నుండి పంట కోత వరకు వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ రంగాల లో నూతన సాంకేతిక వ్యవసాయ విధానాలతో పాటుగా విత్తనా పురుగుమందుల ఎరువుల చట్టాలపై సమగ్ర అవగాహన కల్పించడంతోపాటుగా వ్యవసాయంలో సరికొత్త రకాలైనటువంటి వివిధ పంటలను పండిస్తూ విజయవంతమైనటువంటి అభ్యుదయ రైతుల క్షేత్రాలను సందర్శిస్తూ వ్యవసాయంలోని నూతన సాంకేతికత ను డీలర్లకు అవగాహన కల్పించడంతోపాటుగా డీలర్ల ద్వారా వారి వద్దకు వచ్చేటువంటి రైతులకు వ్యవసాయ ఆధునిక సాంకేతిక విజ్ఞానంపై అవగాహన కల్పించడం జరుగుతుందని రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా స్వల్పకాలిక పంటల కు ప్రత్యామ్నాయంగా దీర్ఘకాలిక పంటలను వేయడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుసంధానకర్త శ్రీ నరేంద్ర మరియు రైతు సత్యనారాయణ తో పాటుగా వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాయికృష్ణ ప్రవీణ్ మరియు మెదక్ జిల్లాకు చెందిన 40 మంది డీలర్లు పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్ట్స్ అందజేసిన అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే ముఖ్యమని అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి అన్నారు.జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా సిద్ధిపేట షోటోకన్ స్టైల్ కి చెందిన 14 గురు కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన%శీ%దున చిన్నారులకు మంగళ వారం రోజున కమీషనర్ కార్యాలయంలో బ్లాక్ బెల్ట్స్ , దృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ రక్షణ గురించి చిన్నప్పుడే పిల్లలకు కరాటే నేర్పించాలనీ సూచించారు. మహిళలకు కరాటే ఎంతో అవసరమని తెలిపారు.కరాటే నేర్చుకోవడం వలన ఇమ్యూనిటీ పవర్, బాడీ ఫ్లెక్సిబుల్, వేట్లాస్ తో పాటు శారీరకగాను, మానసిక గాను ఎంతోగానో దోహదపడుతుందన్నారు. కరాటే నేర్చుకోవడం వలన స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో మెరిట్ సాధించి తల్లి తండ్రులకు విద్యా నేర్పిన గురువు కు మంచి పేరును తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ పోటీ ప్రపంచంలో మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలంటే కరాటే బాగా ఉ పయోగపడుతుందనీ చెప్పారు.. విద్యతో పాటు ఆటలు, మరియు కరాటే, సంగీతం సాహిత్యం, ఏ రంగంలో ప్రావీణ్యం ఉంటే ఆ రంగంలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కరాటే చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, సిద్దిపేట జిల్లా చీఫ్ రాచకొండ ఆంజనేయులు, జిల్లా జోనల్ చీఫ్ భాగ్యరాజ్ , మరియు బ్లాక్ బెల్ట్ మాస్టర్స్, ప్రవళిక, తేజశ్విన్ పాల్గొన్నారు.

# మదుబాబులకు అడ్డగా మారిన హైస్కూల్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మద్యం బాబులు వీరంగం సృష్టించారు. దసరా సెలవుల నేపథ్యంలో 14 రోజులు స్కూలుకు సెలవులు రావడంతో గుర్తుతెలియని దుండగులు క్లాస్ రూమ్ తాళాలు పగలగొట్టి ఫర్నిచర్, ఫ్యాన్లు,ధ్వంసం చేసి బీరు బాటిల్ పగలగొట్టడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల తెలిపారు.స్కూలుకి ప్రహరీ గోడ లేకపోవడంతో మందు బాబులకు అడ్డగా మారిందన్నారు ఇకనైనా ప్రభుత్వ అధికారులు స్పందించి హైస్కూల్ కు ప్రహరీ కూడా నిర్మించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. అలాగే ప్రైమర్ స్కూల్ లో గుర్తుతెలియని దుండగులు టీవీని అపహరించడం జరిగింది.

## లద్నూర్ రిజర్వాయర్ నింపి రైతులకు సాగునీరు అందించాలి




మద్దూరు/మేజర్ న్యూస్: లద్నూర్ రిజర్వాయర్ నింపి వెంటనే రైతులకు సాగునీరు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ అన్నారు. మంగళవారం రాగుల రవి అధ్యక్షతన సిపిఎం పార్టీ లద్నూర్ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్ హాజరై మాట్లాడుతూ రిజర్వాయర్ ప్రారంభించి 14 సంవత్సరాలు గడిచినప్పటికీ నేటికీ ఆ రిజర్వాయర్ 30% అసంపూర్తిగా ఉందని గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం పనులు చేపట్టలేదని అన్నారు. నామమాత్రంగా నీళ్లు వదిలి చేతులు దులుపుకున్నారని దీని వెంటనే రాష్ట్ర ప్రభుత్వాన్ని స్పందించి రిజర్వాయర్ పూర్తిచేసి మద్దూర్ దూల్మిట్ట మండలాలకు సాగునీరు అందించి రైతాంగాని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి చొప్పరి రవికుమార్ మండల నాయకులు గ్రామ నాయకులు కొండూరు ఎల్ల స్వామి కొమ్ము భాస్కర్ కాసర్ల కనకయ్య ఉడత సిద్దిమల్లు కొలుపుల శ్రీను రవి రాజయ్య మల్లయ్య హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా పటాన్ చెరు డియస్పి కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



తాకిడి వలన అధిక ట్రాఫిక్ సమస్య ఉంటుందని, ఈ సమస్యను అధిగమించడానికి ట్రాఫిక్ ఎంఫోర్స్.మెంట్ చేయాలని, తరుచూ వెహికల్ చెకింగ్ చేయాలని, నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం ద్వారా వివిధ రకాల నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. జిల్లాలో నిషేదిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదం మోపాలన్నారు. జిల్లా సరిహద్దులలో, హైవే లపై హై-రెసల్యూషన్ సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని, సిసి కెమెరాల ప్రాధాన్యతను పట్టణ ప్రజలకు వివరిస్తూ పలు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న నాన్ బేలబుల్ కేసులను ఛేదించడానికి సబ్-డివిజన్ స్థాయిలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి ఎన్. బి. డబ్ల్యూ ఏక్సిక్యూట్ అయ్యేవిధంగా చూడాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తూ, మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, భూ సంభందిత చీటింగ్స్ మరియు నూతన చట్టాల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, పటాన్ చెరు డియస్పి రవీందర్ రెడ్డి, పటాన్ చెరు ఇన్స్పెక్టర్స్ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ పై నిర్లక్ష్యం చేయరాదు

## : మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఇంటింటి చెత్త సేకరణ చేసే మున్సిపల్ వాహనాల డ్రైవర్ లతో మంగళ వారం రోజున మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణలో ప్రముఖ పాత్ర వహించేది చెత్త వాహనాల డ్రైవర్ లు,సిబ్బంది కాబట్టి తప్పనిసరిగా ఉదయం మున్సిపల్ కార్యకయంలో సిబ్బంది హాజరు తీసుకున్న అనంతరం వెంటనే వార్డులలో చెత్త సేకరణకు వెళ్ళాలని ఆదేశించారు. సరైన సమయానికి వార్డులలోకి వెళ్తేనే పట్టణ నివాసితులు చెత్తను వేరు చేసి వాహనానికి ఇస్తారన్నారనీ అన్నారు. అన్ని వాహనాల ఫిట్నెస్ చెక్ చేపించాలని ఆదేశించారు.ఏవైనా వాహనాల ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే మరమ్మత్తులు చేపించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ చేస్తున్న సమయంలో ప్రతిరోజు ప్రతి వార్డులో 10 గృహాల నుండి చెత్త సేకరణ చేసినట్లుగా వారి వద్ద నుండి సంతకాలు సైతం పుస్తకంలో సేకరించాలని ఆదేశించారు. చెత్త సేకరణ అయిన అనంతరం మధ్యాహ్నం సమయంలో పట్టణ శివారు ప్రాంతాల్లో సైతం ఉన్నటువంటి చెత్తను తొలగించాలని ఆదేశించారు. ప్రతి వార్డులో చెత్త తడి,పొడి,హానికర చెత్తగా వేరు చేయు విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు చెత్త ఇచ్చేలా చూడాలని ప్రతి ఆర్



పి వార్డులో ఉదయం సమయంలో తిరగాలని తెలిపారు.అందరం శ్రమించి సిద్దిపేటను స్వచ్ఛ సిద్దిపేటగా తీర్చిదిద్దుదామన్నారు.డి ఆర్ సి సి లోని కాంపాక్టర్ ని వెంటనే మరమ్మత్తు చేపించలని డి ఈ నీ ఆదేశించారు.వాహనాలు ఏ సమయానికి ఏ ప్రాంతంలో ఉన్నాయి రోజులో ఎన్ని కిలో మీటర్లు తిరిగింది అనే ప్రతి సమాచారం జీ పీ ఎస్ ట్రాకింగ్ విధానం ద్వారా పరిశీలించటం జరుగుతుందన్నారు.చెత్త సేకరణ వాహనాలకు ఏవైనా మరమ్మత్తులు చేయించాల్సి ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి మరమ్మత్తులు చెపించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రేరణ (డి ఈ) ,మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్),కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిరంలో ప్రారంభమైన సప్త కార్యక్రమం



రాయికోడ్, మండల కేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునఃప్రారంభిస్తున్న సందర్భంగా 15వతేది మంగళవారం నుండి 21వతేది సోమవారం వరకు నిరంతరం విరామం లేకుండా భగవంతుణ్ణి నామస్మరణ తో భజన చేస్తూ సప్త కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అలాగే 19వతేది శనివారం దేవిదేవతల విగ్రహాల ఊరేగింపు,మంటప ప్రవేశం పుణ్యవచనము,ఋత్విక వరము,దేవతలకు మంటప ఆహ్వానము, సర్వతో భద్రమండలం,వాస్తు మండలం,నవగ్రహ మండలం,ఆహ్వానం, స్థాపణము,పూజనం,అగ్నిమంథనం,విగ్రహాలకు ధాన్యాధివాసం,నవగ్రహ హెూమం,జలదివాసం,తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించి మహాహారతి ఇచ్చి తీర్థప్రసాదాల వితరణ 20వతేదీన స్వస్తి వాచనము,మూలవిరట్ ఆంజనేయస్వామికి మాన్యుసూక్తముచే అభిషేకం,మంటప దేవత హెూమం,మహా గణపతి హెూమం,పురుషాసుక్త,శ్రీసూక్త,రుద్ర,మాన్యు హెూమం,దేవత విగ్రహాలకు స్థాపణము,శ్యయది వాసము,పుష్ప పలది వాసము,మహాహారతి, తీర్థప్రసాదాల వితరణ 21వ తేదీన వేదఘోష,మంటప దేవత,షోడశ ఉపచార పూజ,స్వస్తివాచనము హెూమం,యంత్ర ప్రతిష్ట తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు,ఈ కార్యక్రమానికి సద్గురు మాధవనంద సరస్వతిస్వామి,సద్గురు సోమలింగా శివాచార్య స్వామి,వైరాగ్య శిఖమణి అవధూత గిరి మహరాజ్,సద్గురు చిన్మయ జ్ఞాని చెన్న మల్లిఖార్జున స్వామి మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్, తదితరులు పాల్గొననున్నారు.

## స్వచ్ఛందంగా రక్తదానం చేసిన మండల యువకులు

జిన్నారం మేజర్ న్యూస్:భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి దినోత్సవం సందర్భంగా గుమ్మడిదల మండలంలో ప్రతి ఏటా మాదిరిగానే వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 13వ మెగా రక్తదాన శిబిరంలో జిన్నారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన యు-వకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేశారు. జింక గణేష్, ధర్మారెడ్డి, యోగి, మధు, గంగాధర్, రోషన్ రక్తదానం చేయగా నిర్వాహకులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు బిక్షపతి రెడ్డి, రాళ్లకత్వ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి పంపిణీ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పార్టీలకతీతంగా పేదలందరికీ సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోందని ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం ఖేడ్లోని ఆయన నివాసంలో పేట మండలం బూర్గుపల్లి గ్రామానికి చెందిన అరుణ్కుమార్కు మంజూరైన రూ.30 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్దిదా కుటుంబీకులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరమాండ్లుగౌడ్, సత్యనారాయణ, నూజీ ఎంపీటీసీ రాజు తదితరులు పాల్గొన్నాం

## నస్కల్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఇందిరమ్మ కమిటీని వేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి లక్ష్మా గౌడ్ లింగా గౌడ ఆధ్వర్యంలో ఎంపిక చేసి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందించారు. ఈ కమిటీలో అన్ని కులాలకు అవకాశం కల్పిస్తూ కమిటీని తీర్మానం చేయడం జరిగింది. కమిటీలో ఎంపికైన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాపై నమ్మకం ఉంచి మాకు ఇందిరమ్మ కమిటీల అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఏ కార్యక్రమాలు చేపట్టిన కర్తవ్యం నెరవేరుస్తామని అన్నారు.కమిటీ సభ్యులు కొమ్మాట పుష్పలత, మంగలి జ్యోతి,మెట్టు వెంకట్, మన్నె జలంధర్, మహమ్మద్ షానమద్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో కుమ్మట దేవరాజు సాకలి రవి మంగళ దేవరాజు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ పట్టివేత



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ఈ నెల 14 న ఉదయం యస్ ఐ పరశురాం పెట్రోలింగ్ నిర్వస్తుండగా మండల పరిధిలోని అందే గ్రామం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీని పట్టుకొన్నట్లు మంగళ వారం రోజున విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.లారీ ఓనర్ కూర అనిల్ కుమార్ డ్రైవర్ దేశెట్టి చింటూ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ తెలిపారు.

## నేడు బొల్లారంలో విద్యుత్ అంతరాయం

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలో నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సబ్ స్టేషన్ -3 లో విద్యుత్ అంతరాయానికి వినియోగదారు పారిశ్రామికవేత్తలు సహకరించాలని ఏడిఈ అశోక్ రావు అన్నారు.132 కెవి సబ్ స్టేషన్ మరమ్మత్తుల నిమిత్తం ఎల్ ఎం ఆర్ సి నుంచి అనుమతులు తీసుకోవడం జరిగిందని, పారిశ్రామిక వాడలోని వినియోగదారులు పారిశ్రామికవేత్తలు సహకరించాలని ఒక ప్రకటనలో కోరారు.

# దివ్య ఆలయ యాత్రలో భాగస్వాములు అవ్వండి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఇండియన్ రైల్వేస్- భారత్ గౌరవ్ రైలు పథకం కింద మొట్టమొదటి మరియు ఏకైక ప్రైవేట్ సెక్టార్ సర్వీస్ ప్రొవైడర్ సౌత్ స్టార్ రైల్, మరియు టూర్ టైమ్స్ ల ఆధ్వర్యంలో దివ్య ఆలయ యాత్రను చేపడుతున్నట్లు ఏపీ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ రమేష్ అయ్యంగార్ సౌత్ స్టార్ ప్రోడక్ట్ డైరెక్టర్ విగ్నేష్ లు వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ.. భారతదేశం యొక్క అతిపెద్ద టూరిస్ట్ రైలు సర్వీస్ ఆపరేటర్, కర్నాటకకు ప్రత్యేక రైలును ప్రకటించిందన్నారు. ఇది ప్రజలకు కర్ణాటక ఆలయాలను సందర్శించడానికి గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 9 రోజుల్లో అన్ని కలిసిన ప్యాకేజీ పర్యటన డిసెంబర్ 05న ప్రారంభమవుతున్నదున బుకింగ్లు తెరవబడినట్లు పేర్కొన్నారు.ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజలకు గొప్ప అవకాశం గా చెప్పారు. 9 రోజుల వ్యవధిలో కర్ణాటకలోని అత్యంత ప్రముఖ దేవాలయాలు - నవబృందావనం, గోకర్ణ, మురుడేశ్వర్, కొల్లూరు, శృంగేరి, హొరనాడు, ధర్మస్థల, కుకి సుబ్రమణ్య, మైసూర్, శ్రీరంగపట్నం, మేల్కోటేలను సందర్శించవచ్చునని అన్నారు.

డిసెంబర్ 9, సోమవారం - ధర్మస్థల మంజునాథ స్వామి దర్శనంబీ డిసెంబర్ 10, మంగళవారం - కుక్కే సుబ్రమణ్య స్వామి దర్శనం, సర్ప దోషం/ కుజ దోషం పూజ చేసే అవకాశం. ఈ యాత్రలో పాల్గొని గోకర్ణలోని నక్షత్రం, తిథీతో సంబంధం లేకుండా పిండ తర్పణం చేసి మన పూర్వీకుల ఆశీసులు పొందే సదవకాశం కలగనున్నట్లు చెప్పారు.పూర్తిగా ఏసి రైలులో గమ్యస్థానాలు మరియు మార్గాల గురించి సమాచారం కోసం పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్లు, సీసీటీవీ కెమెరాలు, ప్రతి కోచ్కు టూర్ మేనేజర్ వంటి అనేక రకాల సౌకర్యాలు కలిగిస్తున్నట్లు స్పష్టం చేశారు.

ఈ ప్యాకేజీలో ఉల్లిపాయ మరియు వెల్లుల్లి లేకుండా దక్షిణ-భారత వంటకాలు వడ్డించనున్నట్లు చెప్పారు. ప్రయాణీకులు గమ్యస్థానాలను సందర్శించేటప్పుడు తమ లగేజీని కోచ్లో ఉంచుకోవచ్చునని, లగేజీకి రక్షణ కల్పించేందుకు ప్రతి కోచ్కు సెక్యూరిటీ గార్డులను నియమించామని అన్నారు.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజల కోసం గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, నల్గొండ, మిర్యాలగూడ, సికింద్రాబాద్లలో రైలు ఎక్కేందుకు వీలు కల్పిస్తున్నారు.ఈ ప్రయాణం సీనియర్ సిటిజన్లకు ఒక చక్కటి అవకాశం.ప్రయాణ సమయంలో నిర్ధా రించబడిన ప్రదేశాల్లో వసతి కలిపించబడుతుంది.అలాగే ప్రయాణీకులకు ఐడి కార్డులు ఇవ్వబడతాయి. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ ప్రయాణం కోసం లీవ్ ట్రావెల్ కన్సెషన్ (ఎల్ టి సి)ని ఉపయోగించవచ్చు మరియు రీయింబర్స్మెంట్ క్లెయిమ్ చేసుకొనవచ్చునని వెల్లడించారు.ప్యాకేజీ థర్డ్ ఏసీకి రూ. 33,000/-, థర్డ్ %ూజ% ప్రీమియం రూ. 37,000/- మరియు సెకండ్ ఏసీకి రూ. 40,000/- తో ప్రారంభమవుతుంది. ప్రయాణికులు %ఙఙ.తీఖఱఅ- ‾శీబతీ.ఱఅ% లేదా 93550 21516 ద్వారా బుకింగ్లు చేయవచ్చునని వారు స్పష్టం చేశారు.

## శవర్మ తిని, ఆల్వాల్లో పలువురికి అస్వస్థత.-మొద్దు నిద్రలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు

**- శవర్మ తింటే ఆసుపత్రి పాలే - మటన్, చికెన్, బీఫ్ మాంసంతో రోల్స్లా తయారు ఆకర్షితులై తింటున్న యువత**

ఆల్వాల్,మేజర్ న్యూస్ :ఆల్వాల్ పి. ఎస్., సర్కిల్ పరిధిలోని లోతు కుంట లో శ్వర్మ తిని పలువురు అశ్వస్థత కు గురై ఆసుపత్రిలో పాలయ్యారు. మంగళవారం లోతుకుంట లోని గ్రిల్ హౌస్ లో శవర్మ తిన్న కొందరు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. ఇదే కేంద్రం లో కల్తీ షావర్మ తిని అనారోగ్యానికి గురికావడం తో నెలరోజుల క్రితం మునివేసిన ఈ గ్రిల్ సెంటర్ కొందరి అండదండలతో తిరిగి తెరిచారని స్థానికులు ఆరోస్తున్నారు. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నా ఫుడ్ ఇన్స్పెక్టర్లు పట్టించుకోకపోవడం పట్ల మతలబు ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హొటల్స్, ఫుడ్ కోర్ట్ లు, గ్రిల్ సెంటర్ లు, బేకరీ లు యాడేచ్చగా కల్తీ ఆహార పద్దారతాలతో తయారు చేసి విక్రయిస్తున్నా అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు లేదని, మామూళ్ళ మత్తులో జోగుతూ ప్రజారోగ్యా న్ని గాలికి వదిలేస్తున్నారని వాపోయారు. శవర్మ అనే వంటకం మన ప్రాంత వంటకం కాదని, మధ్య ప్రాచయం లో, టర్కీ లో పుట్టిన ఈ వంటకం మన వరకు పాకిందని, ఈ వంటకం ఆయా ప్రాంతాల్లో ఆహారపు అలవాట్లలో ఒకటిగా వారికి అలవాటు గా మారిందని, ఈ కొత్త వంటకానికి ఆకర్షితులై యువత మనకు అలవాటు లేనీ ఈ వంటకు మన వంటికి పడదని యువత గ్రహించి తినడం మానివేయాల నే విషయాన్ని




గ్రహించి ఆరోగ్యాల్ని కాపాడుకోవాలను పలువురు వైద్యులు, సూచిస్తున్నారు. ఇది ఏమైనా ఫుడ్ ఇన్స్పెక్టర్స్ మొద్దు నిద్ర విడి క్షత్ర స్థాయిలో ఆహార పదార్థలను తయారు చేసి విక్రస్తున్న హొటల్స్, బేకరీ, ఫుడ్ కోర్ట్, గ్రిల్ సెంటర్, శావర్మ సెంటరలపై నిరంతర పర్యవేజషణ చేసి ఆరజాల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి వారిపై క్రిమినల్ కాసులు పెట్టీ, వారు నడుపున్న ఇ సెంటర్ లను మూసివేయాలని కోరుతున్నారు.

## భాగ్య నగర్లో బంగ్లాదేశ్ పరిస్థితి..! - విశ్వ హిందూ పరిషత్



**- ఏ హిందు దేవాలయాల ధ్వంసం వెనక దాగి ఉన్న కుట్రను వెలికితీయాలి**

**- ఏ పిచ్చి వాళ్లకు హిందువుల దేవాలయాలే కనిపిస్తున్నాయా..?**

**- ఏ మసీదులు, చర్చీలు కనపడవా..?**

**- ఏ విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముఖ్ ప్రతినిధి పగుడాకుల బాలస్వామి**

సోమాజిగూడ/మేజర్ న్యూస్:భాగ్యనగర్ లో హిందువుల పరిస్థితి దయనీయంగా మారిందనీ, హిందూ దేవాలయాలకు రక్షణ కరువైందనీ విశ్వ హిందూ పరిషత్ ఆరోపించింది. ఆలయాల్లోని విగ్రహాలు ధ్వంసమవుతున్నాయనీ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దేవాలయాల పరిస్థితి మరింత అధ్వానంగా మారిందనీ విశ్వహిందూ పరిషత్ ప్రచార ప్రముఖ్ ప్రతినిధి పగుడాకుల బాలస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం భాగ్య నగర్ లో దేవాలయాల వరుస విధ్వంసం వెనక భారీ కుట్ర దాగి ఉన్నదనే అనుమానం వ్యక్తం అవుతోందనీ, గత కొద్దిరోజులుగా భాగ్యనగర్ లోని హిందూ దేవాలయాలను కొందరు దుండగులు ధ్వంసం చేస్తున్నారనీ అన్నారు. మత సామరస్యాన్నీ దెబ్బతీయడానికే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారనీ అందులో భాగంగా గానే సంతోష్ నగర్ రక్షపురంలోని అమ్మవారి దేవాలయాన్ని ఇద్దరు ఇతర మతస్థులు అకారణంగా ధ్వంసం చేశారనీ తెలిపారు. కానీ పోలీసులు ఆ దుండగులకు మతిస్థిమితం లేదని కేసును నిర్వీర్యం చేశారనీ, ఇలాగే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్?లో కూడా దుర్గామాత విగ్రహం ధ్వంసం చేస్తే మతిస్థిమితం లేని వ్యక్తిని చూపిస్తున్నారనీ ఆరోపించారు. మాసబ్ ట్యాంక్ దగ్గర దుర్గామాత దగ్గర గొడ్డు మాంసం వేయడంతో అపవిత్రం చేయడం జరిగిందనీ, ఇటీవల సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం ధ్వంసం చేయడం చూస్తే... భాగ్యనగర్ లో పెద్ద కుట్ర దాగి ఉన్నదని స్పష్టమవుతోందన్నారు. ఈ విషయం లో వెంటనే నిఘా సంస్థలు స్పందించి , ఆ కుట్ర వెనకాల ఏ శక్తి ఉన్నదో వెంటనే గుర్తించాలనీ డిమాండ్ చేశారు . భ్యాగ్యనగర్ లో మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు కొన్ని మత ఛాందసవాదులు కుట్రలు పన్నుతున్నారు. దుండగులను గుర్తించి భాగ్యనగర్ ప్రతిష్ట ను కాపాడి శాంతి భద్రతలు అదుపులో ఉంచేలా చర్యలు తీసుకోవాలనీ లేకపోతే శాంతి భద్రతల కు పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని బాలస్వామి అవేదన వ్యక్తం చేశారు.

## అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లో కింగ్ కోటి, పరదా గేట్, షేర్ గెట్ ప్రాంతంలో మున్సిపల్, జలమండలి, శానిటైజేషన్ , హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మంగళవారం పర్యటించారు. స్ట్రీట్ లైట్స్ , సిసి రోడ్లు, సవరేజ్ లైన్లు, చెట్ల ట్రిమ్మింగ్ రైన్ వాటర్, ఎలక్ట్రికల్ పోల్స్ వంటి సమస్యలను ప్రజలు కార్పొరేటర్ పరిశీలనకు తెచ్చారు. వెంటనే స్పందించి అధికారులకు ప్రజల సమస్యలను వివరించి వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్ కుమార్, సోహెల్ జాబరీ, మన్సూర్ బిన్, ముజఫర్ బేగం, సోహెల్ అన్సారి, సౌత్, నదీమ్, జే ఆర్ సందీప్,కొండయ్య,హితేష్, జగదీష్, ఆదర్శ్, స్థానికులు అజ్మత్ అలీఖాన్, బంటి, మెహదీ అలీ, కైసర్ అబూ, అబ్దుల్ రహీం, ఫారూఖ్, ఆరిఫ్ సాది, సైదలి అలీ, తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వామి ఉరిటి వెంకట్ రావు ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



చందానగర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉరిటి వెంకట్ రావు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప స్వామికి 21వ మహాపడి పూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.చందానగర్ లోని ఆయన నివాసంలో నిర్వహించిన మహాపడిపూజ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి స్వామి వారి పూజలో పాల్గొన్నారు. ఉదయం యజ్ఞం, పూర్ణాహుతి, అభిషేకం, స్వామివారి భజనలు, అనంతరం మహాపడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.మహాపడిపూజ కార్యక్రమానికి అయ్యప్పస్వాములతో పాటు కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్ర ఏంబీసి చైర్మన్ జెరిపేటి జైపాల్, బీజేపీ రాష్ట్ర నాయకులు రవి యాదవ్ యాదవ్,బుచ్చిరెడ్డి, యాదగిరి గౌడ్, టీడీపీ నాయకులు వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సునీత ప్రభాకర్ రెడ్డి,బీజేపీ నాయకులు దాస్, వివిఆర్ యువసైన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తేజాస్ బెస్ట్ ఎంప్లాయీస్కు సత్కారం




ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తేజాస్ ఇంటీరియర్స్ ఎండీ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో సంస్థలో బెస్ట్ ఎంప్లాయీస్ను దసరా ఆయుధ పూజను పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. ప్రముఖ టౌన్ ప్లానింగ్ ఇంజనీర్ టి.రమాదేవి, ఎస్ఎస్ వ్యవస్థాపకులు టి.శశిధర్,మనోహర్రాజు, సుబ్బారావు తదితరులు ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఎస్వీరమణ క్రమశిక్షణ, మంచి వ్యక్తిత్వం, నిబద్ధత, కృషితో గొప్పగా ఎదిగి వ్యక్తికాదు సంస్థ గా ఏర్పడటం గర్వకారణంగా ఉందన్నారు. నైపుణ్యం కనబరిచిన ఉద్యోగులను గుర్తించి సత్కరించడం మంచి సంప్రదాయమన్నారు. తేజాస్ ఓ బ్రాండ్గా ఎదగాలని ఆకాంక్షించారు.

## నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా : చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి మాజీ ప్రొఫెసర్ సాయిబాబా అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. మంగళ వారం మౌలాలి జవహర్ నగర్ లోని సాయిబాబా నివాసానికి వెళ్ళి,మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ..సాయిబాబా తొంబ్కె శాతం వికలాంగుడు అయినప్పటి కీ, కష్టపడి చదివి ఢిల్లీ యూనివర్శిటీలో ప్రొఫెసర్ గా పని చేశారని,ఇది ఆయన పట్టుదలకు నిదర్శనమన్నారు. మార్క్సిజం సిద్ధాంతాన్ని అమలు చేయుటకు జీవితాంతం పోరాటం చేశారని, వామపక్ష భావజాలాన్ని విస్తరింప చేసేందుకు పాటుపడ్డారని తెలిపారు. మతోన్మాద, నియంతృత్వ, ఫాసిస్టు, నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువా త సాయిబాబా, వరవరరావు లాంటి వారంద రిపైన కుట్ర కేసులు, రాజద్రోహం కేసులు పెట్టి కొన్ని సంవత్సరాల పాటు జైల్లో బంధించారని ఆరోపించారు. సాయిబాబాను నిర్దోషిగా సుప్రీంకోర్టు ప్రకటించడమంటే, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను నిలబె ట్టేందుకు, పౌరహక్కులను కాపాడేందుకు సాయిబాబా తన జీవితమంతా పోరాడారని కొనియాడారు. ఆయన నమ్మిన సిద్ధాంతం ప్రపంచ వ్యాపితంగా విస్తరిస్తుందని, సాయి బాబా ఆశయాలు కొనసాగించేందుకు వామ పక్ష భావజాలం కలిగినవారందరూ ఒక వేదిక మీదకు రావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మారుపాక అనిల్కుమార్, ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర,రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యప్రసాద్, శ్రీమాన్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శంకర్ రావు,రొయ్యల కృష్ణమూర్తి, మల్కాజిగిరి మండల కార్యదర్శి యాదయ్య, నర్సింహా రావు, అజీజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు 'సీఎంఆర్ఎఫ్' ఓ వరమని, దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన ఎం.శ్రీనివాస్ గౌడ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నాడు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే, బాధితు డికి ధైర్యం చెప్పి అండగా నిలిచారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఆయన చేత సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేయించి రిఫర్ చేశారు. దీనిని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, తన సహాయ నిధి ద్వారా అరవై వేలు మంజూరు చేశారు. మంగళవారం సంబంధిత రూ 60,000 చెక్కును లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన కార్యాలయంలోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..పేదలు సిఎంఆర్ఎఫ్ ద్వారా మెరుగైన వైద్య చికిత్స పొందే అవకాశం ఉందన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోవడానికి వీలుగా ప్రత్యేకంగా ఇద్దరు సిబ్బందిని నియమించానని తెలిపారు. అర్హులైన పేదలు తన కార్యాలయానికి వచ్చిదరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించా రు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు మండల విజయ్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, సుకేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదు - మాస్టర్ చెఫ్ పోటీలలో స్పష్టీకరించిన నిపుణులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పాకశాస్త్ర కళకు లింగ భేదం లేదని,వంట చేయడం ఒక నైపుణ్యమని, స్త్రీ-పురుష భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ అది అవసరమేనని వక్తలు స్పష్టీకరించారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్-లోని కుకింగ్ క్లబ్ ఆధ్వర్యంలో 'మాస్టర్ చెఫ్' పోటీలను ఆద్యంతం ఉత్సాహ భరితంగా నిర్వహించారు. గీతం ఆతిథ్య విభాగం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం, పాకశాస్త్ర కళల గురించి అవగాహన పెంచడానికి, లింగ భేదం లేకుండా అందరూ వంటను ఒక నైపుణ్యంగా అలవరచుకోవడానికి ఉద్దేశించారు. విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సృజనాత్మకత, సమష్టి కృషి, పాకశాస్త్ర నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ పోటీ ఒక వేదికగా తోడ్పడింది. గీతం పాకశాస్త్ర నిపుణుల మార్గదర్శనంలో, ఈ పోటీలలో పాల్గొన్న వారు కేవలం వంటకాల రుచిపై మాత్రమే కాకుండా, వారిలోని సృజనాత్మకత, పోషకాహార పరిజ్ఞానాలను కూడా



ప్రదర్శించారు.గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ప్రధాన చెఫ్, ఆతిథ్య విభాగం సిబ్బంది తదితరులు ఉల్లాసభరితమైన, ఆకర్షణీయమైన వాతావరణాన్ని పెంపొందించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు.

## అంకురా హాస్పిటల్ రీనల్ ట్యూబులర్ అసిడోసిస్‌తో బాధపడుతున్న ఆరు నెలల పాపకు ప్రాణం పోసింది



హైదరాబాద్ మేజర్ న్యూస్ : స్త్రీలు మరియు శిశు ఆరోగ్యంలో ప్రత్యేక సేవలందించే ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ అంకురా ఫర్ ఉమెన్ %ః% చిల్డ్రన్, మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్న ఆరు నెలల పాపకు ప్రాణం పోయడం ద్వారా ఒక అద్భుతమైన ఘనతను సాధించింది. గొట్టపు అసిడోసిస్. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్‌లో నైపుణ్యం కలిగిన వైద్యులు రోగికి పెరిటోనియల్ దయాలసిస్ చేయించారు, తద్వారా రోగి యొక్క జీవితాన్ని నింపారు మరియు పిల్లల తల్లిదండ్రులలో ఆశను నింపారు.రోగిని అంకురా హాస్పిటల్‌కు తీసుకువచ్చినప్పుడు, పిల్లవాడు బహుళ అనారోగ్యాల కారణంగా తీవ్రమైన స్థితిలో ఉన్నాడు: వేగంగా శ్వాస తీసుకోవడం, తీవ్రమైన నిర్జలీకరణం, మూడు నుండి నాలుగు నెలల వరకు బరువు పెరగకపోవడం, పొటాషియం స్థాయిలు తక్కువగా ఉండటం మరియు శరీరంలో ఆమ్లం పెరగడం. అత్యవసర భావాన్ని గుర్తించిన అత్తాపూర్ అంకురా ఆసుపత్రికి చెందిన పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ ఖలీల్ ఖాన్ వెంటనే చిన్నారిని ఐసీయూలో చేర్చి వెంటిలేటర్‌పై ఉంచారు. క్లినికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా, శిశువు మూత్రపిండ గొట్టపు అసిడోసిస్‌తో బాధపడుతున్నట్లు తేలింది. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అంకుష్ కొమ్మవార్ మాట్లాడుతూ, "క్లినికల్ పరీక్ష ఫలితాల ఆధారంగా, రోగి మూత్రపిండ గొట్టపు అసిడోసిస్‌తో బాధపడుతున్నట్లు నిర్ధారించాము. శిశువుకు మూత్రం మరియు మూత్రపిండాలు రావడంలో ఇబ్బంది ఉంది. రోగికి పెరిటోనియల్ దయాలసిస్ అనేది సాధారణంగా పని చేయడం లేదు, కాబట్టి ఈ ప్రక్రియ గురించి పిల్లల తల్లిదండ్రులతో చర్చించి, వారి ఆమోదం పొందిన తర్వాత, డాక్టర్ రవిదీప్ పీడియాట్రిక్ నెఫ్రాలజిస్ట్ మార్గదర్శకత్వంలో వైద్య బృందం అత్యంత సున్నితమైన మరియు కష్టతరమైన ప్రక్రియను నిర్వహించింది. అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యుల మార్గదర్శకత్వంలో మరియు తల్లిదండ్రుల సహాయక ప్రమేయంతో అత్యాధునిక సదుపాయంలో అందించిన సమగ్ర సంరక్షణ ఫలితంగా శిశువు యొక్క జీవితాన్ని కాపాడుతుంది, బిడ్డ క్రమంగా మెరుగుపడింది, బరువు పెరిగింది. మరింత ఇంటరాక్టివ్, మరియు వయస్సు తగిన మైలురాళ్లను చేరుకుంది. చిన్నారిని విజయవంతంగా డిశ్చార్జి చేశారు.హైదరాబాద్‌లోని అంకురా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ వున్నం ప్రకారం, "అంకురా హాస్పిటల్‌లో, ప్రాణాలను కాపాడటం మరియు మా రోగుల శ్రేయస్సును నిర్ధారించడం మా లక్ష్యం. రాష్ట్రాన్ని ఉపయోగించడంలో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన వైద్యుల బృందం మా వద్ద ఉంది. అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్‌లో అందించిన అపూర్వమైన సంరక్షణ మరియు నైపుణ్యానికి ఈ కేసు నిదర్శనంగా ఉంది. ముసలి రోగి అంకురా హాస్పిటల్‌లో ఖచ్చితమైన ప్రణాళిక, నైపుణ్యంతో కూడిన జోక్యం మరియు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో, ఈ సందర్భంలో ఎటువంటి సమస్యలు లేకుండా దయాలసిస్ విజయవంతంగా నిర్వహించబడింది.

## పినాకిని కలాం పురస్కారాలు ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శాసన మండలి చైర్మన్ సిరికొండ మధుసూధనాచారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.పురస్కార గ్రహీతలను అభినందించారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మురళీమోహన్ రాజు ఆధ్వ ర్యం లో త్యాగరాయగానసభ లో డాక్టర్ఏ.పి.జె.అబ్దుల్ కలాంజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కవిసమ్మేళనం, సా%శీ%స్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అవార్డు గ్రహీతలు డాక్టర్ నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, గజవెల్లి సత్యనారాయణ, డాక్టర్ ఎన్.విజయశ్రీ, బత్తిన నరసింహులు గౌడ్, వేమూరి అనంత రామకృష్ణ శర్మ, వేమూరి మంజుల, దొరికిన కుమార స్వామి, మాధురి లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వి.వి.మహేశ్వరరావు, ఎస్.రామచంద్ర రావు, బి.అరుణ జ్యోతి, మురళీమోహన్ రాజు, డాక్టర్ రాధా కుసుమ, వై.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంచల్ గూడలో సందర్శించిన మలక్‌పేట్ ఎమ్మెల్యే బల్లాల హైదరాబాద్ జిల్లా కలెక్టర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :చంచల్ గూడ ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల తనిఖీలతోపాటు చంచల్ గూడ ఆవరణంలో నూతన ప్రాథమిక ఉన్నత పాఠశాల నిర్మాణం కోసం మంగళవారం మలక్పేట్ ఎమ్మెల్యే బల్లాల తో పాటు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసి నూతన భవన ఏర్పాటు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు,ఈఈ, డిఈ, ప్రిన్సిపాల్, టీచర్స్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ జన్మదిన సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్లో గల సంస్కృతి రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఇంటర్నేషనల్ వైట్ కేన్ సేఫ్టీ డే - 2024 కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో కలిసి పాల్గొన్న టి పి సి సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# బాలసదన్ సందు జాతీయ బాలికల దినోత్సవం

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు స్థానిక బాలసదన్ నందు జాతీయ బాలికల దినోత్సవం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ సంగారెడ్డి బాలసదన్ నందు జాతీయ బాలికల దినోత్సవం, సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపుకుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహంల గురించి అవగాహన కార్యక్రమాలు చేస్తారు.సమాజంలో మహిళల హోదాను ప్రోత్సహించటానికి జరుపుకుంటారు. అమ్మాయిలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొంటున్న వివిధ రకాల సాంఘిక విప్లక్ష దోపిడీని తొలగించడం చాలా అవసరం, సమాజంలో మహిళల అవసరం గురించి అవగాహన పెంచడానికి, వివిధ రాజకీయ, కమ్యూనిటీ నాయకులు సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం అమ్మాయిలు గురించి ప్రజలకు చెప్పడం జరుగుతుంది పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిధంగా




వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని హెచ్చరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ది. రమేష్ గారు, టి డబ్ల్యూ ఓ తదితరులు పాల్గొన్నారు.

# నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు తప్పవు - ఎస్ఐ పోచయ్య



రేగోడు సూర్య- మేజర్ న్యూస్- నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ పోచయ్య హెచ్చరించారు. మంగళవారం రేగోడు మండలంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ఎస్సై వాహనాల తనఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారుడు మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన, సెల్ఫోన్ డ్రైవింగ్ చేసిన చర్యలు తప్పవని మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు తగు ధ్రువపత్రాలు వాహనంతో పాటు ఉంచుకోవాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాల్లో సామర్థ్యానికి మించిన అధికలోడు, ప్యాసింజర్లను ఎక్కించుకుంటే చర్యలు తప్పవని ఎస్సై పేర్కొన్నారు.

# పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించేందుకు రోజువారి లక్ష్యాలను కేటాయించుకోవాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## ధరణి పెండింగ్ దరఖాస్తులపై తాసిల్దార్లతో సమావేశమైన జిల్లా కలెక్టర్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ కలెక్టర్ ఛాంబర్ లో ధరణి దరఖాస్తులు పెండెన్సీ పై సంబంధిత తాసిల్దారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ .పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై మండలాల వారీగా తాసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో పెండెన్సీ లో 3000ధరణి దరఖాస్తులు ఉన్నాయన్నారు 30 జూన్ వరకు ఏవైతే పెండింగ్ ధరణి దరఖాస్తులు ఉన్నాయో వాటిని వెంటనే త్వరితగతిన కలెక్టరేట్ సూపర్డెంట్ తో సమన్వయం చేసుకొని ముగించాలన్నారు. ఈ దరఖాస్తులకు ముగింపుకు వారం గడువు తేదీ ఇస్తున్నట్టు తెలిపారు జెన్యూన్ పట్టాదారు విషయంలో తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు ఇనాం కేసులో విషయంలో తాగు జాగ్రత్తలు తీసుకోవాలి చెప్పారు..డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించా లని అన్నారు. మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, గ్రామస్థాయి పెరిగిన రీ సెటిల్మెంట్ రికార్డ్(ఆర్ ఎస్ ఆర్) విషయంలో కా స్రా , సంబంధిత బేస్ రికార్డ్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ధరణి దరఖాస్తులను తిరస్కరించిన పక్షంలో అందుకు స్పష్టమైన కారణాలు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు స్పష్టంగా అప్ లోడ్ చేయాలని, అలా చేయడం వల్ల ప్రజలకు ఎందుకు దరఖాస్తు తిరస్కరించారనేది అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు. కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారిస్థాయి లో, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో ఉన్న దరఖాస్తులపై పక్కా ప్రణాళికతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని డిఈఓకు

## వినతి పత్రం ఇచ్చిన పిసిసి సభ్యులు



రేగోడు సూర్య- మేజర్ న్యూస్: రేగోడు మండలంలో ఖాళీలు ఉన్న44 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని పిసిసి సభ్యులు మున్నూరు కిషన్ మెదక్ డిఈఓ కార్యాలయంలో మంగళవారం డిఈఓ రాధాకిషన్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ ను కాపాడవలసిన బాధ్యత మీదేనని విద్యార్థుల భావితరాల భవిష్యత్తును గుర్తుపెట్టుకొని మారుమూల ప్రాంతమైన రేగోడు మండలానికి గుర్తించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని డిఈఓ కు వినతి పత్రంలో పేర్కొని చెప్పినట్లు పిసిసి సభ్యులు తెలిపారు.

# కొల్చారం మండలంలో క్రికెట్ టోర్నమెంట్



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నగనాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జిపిఎల్ ప్రీమియర్ క్రికెట్ లింగ్. టోర్నమెంట్లో చిన్నఘనపూర్ గ్రామానికి చెందిన జిపి ఎవెంజర్స్ విన్నర్ గా నిలవడం జరిగింది. ఈ ప్రీమియర్ లీగ్ లో ఎనమది జట్టులు పోటీ పడగా, ఘనాపూర్ అవెంజర్స్ విన్నర్ ఓనర్ బైకరి శ్రీకాంత్ 50 వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందుకున్నారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ క్రీడా పోటీని నిర్వహించడం వలన యువత చెడుదారి పట్టకుండా, యువతకు క్రీడల యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ, వారి శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో దూరంపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న గణపురం గ్రామ య-ువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండలం లో బిజెపి సభ్యత్వ



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా లోని కొల్చారం మండలం లో అన్ని గ్రామాల్లో బిజెపి సభ్యత్వం నమోదుగత 20 రోజులుగా మొదటి విడుతలో భాగంగా కొల్చారం మండలంలో బిజెపి విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది, కొన్ని రోజుల నుంచి మండల కేంద్రమైన కుల్చారం బస్ సాండ్ ఆవరణలో పాటు చిన్న ఘనపూర్, కొల్చారం గ్రామంలో ని ఎస్సీ కాలనీలో ఇంటింటికీ వెళ్తూ బిజెపి కార్యకర్తలు.నాయకులు సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వ ఇంచార్జీ వల్దస్ మల్లేష్ గౌడు.మెదక్ జిల్లా ఓ బి సి అధ్యక్షుడు చింతల యాదగిరి. బిజెపికొల్చారం మండల సెక్రటరీ నాని,మండల ,చిన్నఘనాపూర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పల్లె రవికాంత్.బూత్ అద్యక్షులు మంద మహేష్,జోగిపేట బాబా గౌడ్,పెంటయ్య. నవీన్,అశోక్.మల్లేష్, తో పాటు బిజెపి మండల నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జిన్నారంలో ఘనంగా

# శతాధికా వృద్ధురాలి జన్మదిన వేడుకలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్రానికి చెందిన చాలాక్ లక్ష్మీబాయి తల్లి శాంతాబాయి శతాధిక జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. శాంతాబాయి సంపూర్ణ ఆరోగ్యంతో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శాంతాబాయి కొడుకులు, కూతుళ్లు, కోడళ్ళు అల్లుళ్లు, మనుమలు, మనవరాళ్ల, మునిమనుమలు అందరూ కలిసి కేక్ కట్ చేయించారు. ఇప్పటికీ శాంతాబాయి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. శతాధిక వృద్ధురాలిగా శాంతాబాయి ప్రస్తుత తరుణంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం విశేషం.